7లో..

8లో..



మత్తు మందుల విక్రయాలపై నిఘా

జిల్లాలో నార్కోటిక్ డ్రగ్స్ అమ్మకాలపై ప్రత్యేక దృష్టి

ఇకపై నెలలో నాలుగు రోజుల పాటు ఆకస్మిక తనిఖీలు

జగిత్యాల, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): మెడికల్ దుకా ణాలు, ఏజెన్సీల్లో మత్తు మందుల (నార్కోటిక్ డ్రగ్స్) విక్రయాలపై ప్రభుత్వం నిఘా తీవ్ర తరం చేసింది. పలు జిల్లాల్లో వీటి అమ్మకాలు జోరుగా జరుగుతున్నా యని గుర్తించింది. మత్తు మందుల విక్రయాలపై, నకిలీ డ్రగ్స్ నిర్మూలన పై తనిఖీలు నిర్వహించాలని ఇటీవల రాష్ట్ర డ్రగ్స్ నియంత్రణ శాఖ డైరెక్టర్ కమలా సన్‌రెడ్డి ఆదేశించారు. దీంతో జిల్లాలోని పలు మెడికల్ దుకాణాల్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయ డానికి సిద్ధ మవుతున్నారు.

కొన్ని చోట్ల ఇప్పటికే తనిఖీలు చేపట్ట గా... ఇంకా ముమ్మరం చేయనున్నారు. గత నెలలో సైతం కొన్ని మెడికల్ దుకాణా లు, ఏజెన్సీలను అధికారులు తనిఖీలు చేసి వైద్య, ఆరోగ్య శాఖకు నివేదిక పంపించారు. ఇకపై జిల్లా లోని అన్ని ప్రాంతాల్లో నెలలో కనీసం నాలుగు రోజుల పాటు ఆకస్మిక తనిఖీలు చేసి ఎప్పటి కప్పుడు మెడికల్ దుకాణాలు, ఏజెన్సీలల్లో ఉన్న మందుల నిల్వలపై నివేదిక సమర్పించాలన్న ఆదేశాలు ఔషధ నియంత్రణ శాఖ అధికారులకు వచ్చాయి. దీంతో అధి కారులు బృందాలుగా మారి క్షేత్ర స్థాయిలో ప్రైవేటు ఆసుపత్రులు, ప్రధాన పట్టణాల్లో ఉండే మెడికల్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టనున్నారు. అదే విధంగా ప్రతీ దుకాణం దగ్గర నిబంధనలతో కూడిన పోస్టర్లు, బ్యానర్లు, అధికారులకు ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు చేయడంపై దృష్టి సారించారు.

పేరు ఒకరిది.. నిర్వహణ మరొకరిది..

మెడికల్ దుకాణాలకు తప్పనిసరిగా మందులు ఇవ్వడానికి ఫార్మాసిస్టు పూర్తి చేసిన వ్యక్తి అందుబాటులో ఉండాలి. ఫార్మాసిస్టు ఉంటేనే మెడికల్ దుకాణ నిర్వహణకు అనుమతి లభిస్తుంది. డి ఫార్మసీ, బీ ఫార్మసీ పూర్తి చేసిన యువతీ యువకుల పేరుతో మెడికల్ దుకాణాలకు అనుమతులు పొందుతున్నారు. కానీ పలు దుకాణంలో ఫార్మాసిస్టు అందుబాటులో ఉండడం లేదు. అద్దె పద్ధతిన ఫార్మాసిస్టు సర్టిఫికెట్లను సేకరిస్తున్నారు. నెలకు సుమారు రూ. 1000 నుంచి రూ. 1500 వరకు ఫార్మాసిస్టు సర్టిఫికెట్‌కు అద్దెను చెల్లిస్తున్నారు. యేడాదికి రూ. 12,000 నుంచి రూ. 18,000 వరకు డిమాండ్‌ను బట్టి సర్టిఫికెట్లను అద్దెకు సేకరించి దుకాణాలను నిర్వహిస్తున్నారు. ఫార్మాసిస్టు పేరుతోనే లైసెన్స్‌లు జారీ చేస్తున్నారు. వారి అర్హత ధ్రువపత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసి అనుమతులు పొందుతున్నారు. తదుపరి ఫార్మాసిస్టుకు కేవలం సర్టిఫికేట్ అద్దె చెల్లించడం మినహా అందుబాటులో ఉంచడం లేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఔషధ నియంత్రణ శాఖ అధికారులు చేస్తున్న తనిఖీల్లో భాగంగా ఫార్మసిస్టు నిబంధనను సైతం పక్కాగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

జిల్లాలో 700కు పైగా దుకాణాలు...

జిల్లా వ్యాప్తంగా సుమారు 700కు పైగా రిటైల్ మెడి కల్ దుకాణాలున్నాయి. వీటితో పాటు జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి తదితర పట్టణ ప్రాంతాల్లో సుమారు వందకు పైగా హోల్‌సేల్ మెడికల్ ఏజెన్సీలు నిర్వహి స్తున్నారు. ఇందులో పదుల సంఖ్యలో మెడికల్ దుకా ణాల నిర్వాహకులు నిబంధనలను పట్టించుకోక పోవ డం, మందుల కొనుగోళ్లు, విక్రయాలను ఇష్టారీతిగా జరుపుతుండడం, ఎటువంటి రికార్డులు నిర్వహించ కుండా లావాదేవీలను కొనసాగిస్తుండడం వంటి పరి స్థితులపై తాజాగా అధికారులు దృష్టి సారించారు. కాం గ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల నేపథ్యంలో జిల్లా లోని మెడికల్ దుకాణాలపై అధికారులు నిఘాను మ రింత పటిష్టం చేస్తున్నారు. ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు, వినియో గంపై పక్కాగా దృష్టి సారించి చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మెడికల్ దుకాణాల్లో విక్రయించే మత్తు మందులపై అధికారులు నిఘాను పెంచుతున్నారు.

నిబంధనల అమలుపై నిఘా...

జిల్లాలో కొందరు ఇతర జిల్లాల నుంచి జగి త్యాల జిల్లాకు మత్తు మందులను తరలి స్తున్నట్లు అనుమానిస్తున్నారు. కొందరు వ్యా పారులు పలు మెడికల్ దుకాణాలు తమ ఆధీనంలో పెట్టుకున్నారు. వారి కనుసన్న ల్లోనే విక్రయాలు జరుగుతున్నాయి. నిద్ర మాత్రలు, మత్తు కలిగించే దగ్గు మందు టానిక్, ఇన్‌ఫెక్షన్ ఉన్న వారికి ఇచ్చే యాం టీబయోటిక్స్ మందులను వైద్యులు సిఫార్సు చేస్తేనే విక్రయించేలా అధికారులు దృష్టి సారిస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ నిబంధనల ప్రకారం వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి డ్రగ్స్ విక్రయించరాదు. కానీ పలు మెడికల్ దుకా ణాల నిర్వాహకులు ఈ నిబంధనను ఏ మాత్రం పట్టించుకోకపోవడంపై సంబంధిత అంశంపై ఉక్కుపాదం మోప డానికి ఔషధ నియం త్రణశాఖ అధికా రులు సిద్ధమ వుతున్నారు.



అంతంతమాత్రంగా పర్యవేక్షణ...

జిల్లాలో ఔషధ నియంత్రణ శాఖలో సిబ్బంది కొరత కారణంగా అంతం తమాత్రంగా పర్య వేక్షణ జరుగుతోంది. జిల్లా వ్యాప్తంగా కలిపి ఒకే అధికారి, ఒకరు కార్యాలయ అధికారిణి ఉన్నారు. దీంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం వీలు లేకుండా పోతోంది. దీనికి తోడు ఇతర ప్రాంతాల్లో తనిఖీలకు సంబంధిత అధికారులకు బాధ్యతలు అప్పగించడం వల్ల జిల్లాలో పర్య వేక్షణ గాలిలో కలుస్తోంది. జిల్లా పరిధిలో ప్రతి నెల కనీసం 40 మెడికల్ దుకాణాలను అధి కారులు తనిఖీ చేయాల్సి ఉంటుంది. తనిఖీ సమయంలో తప్పనిసరిగా 12 మెడిసన్స్ నమూ నాలను సేకరించాలి. విక్రయాలకు సంబంధిం చిన రికార్డులు పరిశీలించాలి.



హోల్‌సెల్ విక్రయ కేంద్రాలపై..

జిల్లాలో పలు ప్రాంతాల్లో గల హోల్‌సెల్ విక్రయ కేంద్రాలపై అధికా రులు నిఘా పెట్టారు. జిల్లాలోని మెడి కల్ దుకాణాలకు ప్రధానంగా హైద్రా బాద్, నిజామాబాద్, కరీంనగర్, వరం గల్ తదితర ప్రాంతాల్లో గల ఏజెన్సీల తో పాటు జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి తదితర ప్రాంతాల్లో గల ఏజెన్సీల ద్వారా డ్రగ్స్ తరలిస్తుంటారు. తాజా ఆదేశాల నేపథ్యంలో అధికారు లు ఎక్కువగా ఏజెన్సీలపై దృష్టి సారిం చారు. నార్కో టిక్ డ్రగ్స్, ప్రభుత్వం నిషేధించిన డ్రగ్స్ దిగుమతి చేసుకుం టున్నారా అన్న అంశాన్ని పరిశీలిస్తు న్నారు. దీంతో ఆసుపత్రులకు అను బంధంగా నడిపిస్తున్న మెడికల్ దుకా ణాలపై అధికారులు దృష్టి సారించా రు. ఇటీవల జగిత్యాల సంతోష్‌నగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఎలాం టి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న మందుల దుకాణాన్ని ఔషధ నియం త్రణ శాఖ అధికారులు సీజ్ చేశారు. నిజామాబాద్, జగిత్యాల డ్రగ్ కంట్రోల్ అధికా రులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి యాంటీబయాటిక్, స్టెరా యిడ్, పెయిన్ కిల్లర్ తదితర రూ. 2.10 లక్షల విలువ గల 55 రకాల మందులను స్వాధీనం చేసుకోవడం అక్రమ వ్యాపారుల్లో దడ పుట్టిస్తోంది.

నిఘాను మరింత పటిష్టం

ఉపేంద్ర, జిల్లా ఔషధ నియంత్రణ శాఖాధికారి

జిల్లాలోని మెడికల్ దుకాణాలపై నిఘాను మరింత పటిష్టం చేస్తాము. ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నాము. ఇటీవల పలు దుకాణాల్లో తనిఖీ లు చేసి నిబంధనలను పాటించని నిర్వా హకులపై కేసులు నమోదు చేశాము. జిల్లాలో పలు దుకాణాల్లో అనుమతి లేకుండా మందులు విక్రయిస్తున్నట్లు గుర్తించాము. మత్తు మందుల విక్ర యాలపై సైతం ప్రభుత్వ మార్గదర్శ కాల ప్రకారం నిఘా పెంచుతున్నాము.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

ఇంటర్మీడియట్ నోడల్ అధికారి నారాయణ

జగిత్యాల అర్బన్, జనవరి 30: రానున్న ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఇంటర్మీడియేట్ నోడల్ అధికారి నారాయణ అధ్యాపకులు, విద్యార్థులకు సూచించారు. జగిత్యాల ప్రభుత్వ జూనియర్ కళా శాలలో మంగళవారం జరిగిన వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హా జరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన లక్ష్యాన్ని నిర్ధారిం చుకొని ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులకు సూచించా రు. మరో నెల రోజుల్లో వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నందున ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చా లని అధ్యాపకులను ఆదేశించారు. గత విద్యా సంవత్సరంలో రాష్ట్ర, జిల్లా స్థా యి ర్యాంకులను సాధించిన విద్యార్థులతో నాటు, వివిధ గ్రూపుల టాపర్లను మెడల్స్, బహుమతులతో అధ్యాపకులు సన్మానించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశా ల ప్రిన్సిపాల్ అలియా మక్సద్, లెక్చరర్లు సమీనా, రుమానా, లైబ్రేరియన్ సం పత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతి రెడ్డితో పాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ట్రస్మా పట్టణ అధ్యక్షుడిగా జగన్మోహన్ రెడ్డి

జగిత్యాల అర్బన్, జనవరి 30: జగి త్యాల పట్టణ ట్రస్మా కార్యవర్గ ఎన్నికలు మంగళవారం పట్టణంలోని స్థానిక మా నస హై స్కూల్‌లో జరిగాయి. పట్టణ ట్ర స్మా అధ్యక్షుడిగా జగన్మోహన్‌రెడ్డి, కార్యద ర్శిగా గొల్లపల్లి రాజుగౌడ్, కోశాధి కారిగా రవీందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా వన మాల గంగాధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సమిత రాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని జిల్లా అధ్యక్షులు బోగ రవిప్రసాద్ తెలిపారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమురవెల్లి కిషన్, ముఖ్య సలహాదారు శ్రీధర్‌రావులు వ్యవహరించగా, కస్తూరి రాంబాబు, ఉమా కాంత్ తదితరులున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కా ర్యవర్గాన్ని పలువురు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.





జగన్మోహన్ రెడ్డి-రాజుగౌడ్

మహాత్మ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): జాతిపిత మహాత్మ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో గల ఆడిటో రియంలో మహాత్మ గాంధీ వర్ధంతిని నిర్వహించారు. మహాత్మ గాంధీ చిత్రప టానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడారు. స్వాతంత్రోద్యమంలో మహాత్మ గాంధీ జాతిని ఏకం చేసేందుకు సత్యం, ధర్మం, అహింసాలను ఆయుధంగా మలుచుకొని ఏకం చేశారన్నారు. మహాత్ముడి జన్మదినమైన అక్టోబర్ 2వ తేదీని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా ప్రకటించడం భారతీయులకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బీఎస్ లత, దివాకర, జిల్లాలోని పలు ప్రభుత్వ విభాగాలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నియంతృత్వ విధానం విడనాడాలి

జడ్పీచైర్‌పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల, జనవరి 30(ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ నియంతృత్వ విధానం విడ నాడి ప్రజాస్వామ్య పాలన దిశగా అడుగులు వేయాలని జడ్పీ చైర్‌పర్సన్ దా వ వసంతసురేష్ సూచించారు. సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లా డారు. యాదాద్రి భువనగిరి జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డిపై అధికార కార్యక్ర మం లో అకారణంగా దుర్భాషాలాడి, ఆయనపై దాడికి దిగడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. డిప్యూటీ కేబినెట్ హోదా కలిగిన జడ్పీచైర్మన్ సం దీప్‌రెడ్డిని వేదికపైనుంచి తీసుకెళ్లాలని పోలీసులు హుకుం జారీ చేయడం దా రుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంపై ఏ మాత్రం విశ్వాసం ఉ న్న జడ్పీచైర్మన్ సందీప్‌రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భేషరతుగా క్ష మాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై డీజీపీ ప్రత్యేక చొ రవచూపి పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణించాలి

మెట్‌పల్లి డీఎస్పీ రవిందర్‌రెడ్డి

మెట్‌పల్లి, జనవరి, 30 : విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణించాలని మెట్‌పల్లి డీఎస్పీ రవిందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని అబేంద్క ర్ మినీ స్టేడియంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అం డర్ 8, 10, 12, 14 విభాగాలలోని పోటీలను ఆయన ప్రారంభించారు. పోటీల్లో గెలుపొం దిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాల ను అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డితో కలిసి అందజేశారు.

విద్యార్థులు ఆటల్లో రాణించ డంతో వారి భవిష్యతుకు ఎంతోగానో ఉపయోగపడు తుందన్నారు. డాక్టర్ మారుతిరెడ్డి, నాయ కులు గంగాధర్, సంజీవ్, మహర్షి పాల్గొన్నారు.

ఆగి ఉన్న బైక్ ను ఢీ కొన్న కారు ఒకరి మృతి

జగిత్యాలరూరల్, జనవరి 30 : జగిత్యాల మండలం తిప్పన్నపేట వద్ద ద్విచక్రవాహనాన్ని కారు వెనుకవైపు నుంచి ఢీకొన్న సంఘటనలో ధర్మపురికి చెందిన గొల్లెన తి రుపతి (45) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు జ గిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తెలిపారు. తన పనిలో భాగంగా మృతుడు గొల్లెన తిరుపతి తన స్నేహితుడితో కలిసి ఆదివారం జగిత్యాలకు వచ్చారు. పని ము గించు కొని తిరిగి రాత్రి 11 గంటల సమయంలో ఇద్దరు కలిసి తమ స్వగ్రామం ధర్మపురికి బైక్‌పై వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలోని తిప్పన్నపేట వద్ద మూత్ర విసర్జన కోసం ఆగారు. ఈ క్రమంలో బైక్‌పైన కూర్చొని ఉన్న గొల్లెన తి రుపతిని స్విఫ్ట్ కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టడం తో బైక్‌తోపాటు తిరుపతిని కారు కొద్దిదూరం ఈడ్చుకెళ్లిం ది. దీంతో తిరుపతి తలకు బలమైన గాయాలై ఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు ఎస్సై సధాకర్ తెలిపారు. మృతుడి తండ్రి వెంకటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మద్యానికి బానిసై ఒకరు మృతి

జగిత్యాలరూరల్, జనవరి 30 : జగిత్యాల రూరల్ మం డలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల అంకుస్ (44) అనే వ్యక్తి మద్యానికి బానిసై పురుగుల మందు తాగి మృ తి చెందినట్లు జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తెలిపా రు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం అంకుస్ గతంలో గ ల్ఫ్ వెళ్లి పనిలేక స్వదేశం తిరిగి వచ్చాడు. అప్పటి నుం చి మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో లక్ష్మీపూర్ గ్రా మ శివారులో ఆదివారం పురుగుల మందు తాగాడు. పరి స్థితి విషమించి జగిత్యాల ఏరియా ఆస్ప త్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దూపదీప అర్చక క్రమశిక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా 'ఓరుగంటి'

కథలాపూర్, జనవరి 30 : దూపదీప నైవేద్య అర్చక క్రమశిక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మండలంలోని గం భీర్‌పూర్ గ్రామానికి చెందిన ఒరుగంటి మాధవాచార్యు లను నియమిస్తూ దూపదీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షుడు దౌ లతాబాద్ వాసుదేవ్ శర్మ ప్రకటించినట్లు ఆయన తెలిపా రు. ఇటీవల హైదరాబాదు తుల్జాభవాని ధర్మశాలలో జరి గిన ధర్మశాలలో దూపదీప నైవేద్య సంఘ సమావేశం దౌ లతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో జరగగా సంఘ సభ్యుల అభిప్రాయంతో మాధవాచార్యులను ప్రకటించిన ట్లు తెలిపారు. తనతో పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన కర్నే సాంబయ్యను నియమించినట్లు తె లిపారు. తన నియమకానికి సహకారం అందించిన రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ శర్మలతో పాటు సంఘ నాయకుల కు కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్లమ్మ బోనాలు

బీర్‌పూర్, జనవరి 30: మండలంలోని కొల్వాయి గ్రా మంలో మంగళవారం ఎల్లమ్మ బోనాలను ఘనంగా ని ర్వహించారు. ఎల్లమ్మ బోనాల పట్నాల సందర్భంగా ఈ నెల 26నా గంగ స్నానాలు, 27నా జోగు ఎత్తడం, 28నా పోచమ్మ బోనాలు, 29నా జోగు ఎత్తడం, 30నా పుట్ట వ ద్దకు వెళ్లడం, లందవద్దకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో భా గంగా ఎల్లమ్మ ఆలయం వద్దకు మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో బిందెల్లో నీళ్ల తీసుక వెళ్లి ఆలయం చుట్టు ప్ర దక్షణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

సాగు,తాగు నీటి విషయంలో రాజీ పడేది లేదు

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

వెల్గటూర్, జనవరి 30: ఈ ప్రాంత ప్రజలకు తాగు, సాగు నీరు అందించే వి షయంలో రాజీ పడే ప్రసక్తి లేదని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం వెల్గటూర్‌లో నూతన గ్రామ పంచా యతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. అ ధికారం లోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చే సిన 48 గంటల్లోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరి ధిని రూ.10 లక్షలకు పెంపు వంటి రెండు గ్యారంటీ పథకాలను అమలుకు సం తకం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మిగతా నాలుగు గ్యారంటీ పథకాల అ మలుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారన్నారు. తలాపునే గోదావరి ఉన్నా ఈ ప్రాంతం వారికి తాగు, సాగు నీటికి ఇబ్బంది ఉందని శాశ్వత ప్రాతిపదికన ఈ ప్రాంత ప్రలజకు సాగు, తాగు నీరు అందించాలని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చిన ట్టు తెలిపారు. ఈ ప్రాంత చివరి ఆయకట్టు భూములకు సాగు నీరు అందిం చాలనే ధ్యేయంతో ముందుకు సాగుతున్నామన్నారు. ముఖ్యమంత్రి పేద ప్రజల కు మేలు చేయాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ప్రతీ నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామన్నారు. ఇచ్చిన ప్రతీ హామీకి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నూతన గ్రామ పంచాయతీ భవనం చుట్టూ ప్రహరీ నిర్మాణా నికి, దుబ్బల వాడలో డ్రైనేజీ నిర్మాణానికి, మిగిలిన పనులు చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ మురళి కోరగానే అన్ స్పెంట్ బ్యాలన్స్ నుంచి వారం రోజుల్లో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బ్యూటీ షియన్ కోర్సులో శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. బేటీ బచా వో బేటీ పడావో బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరుగు మురళి, ఎంపీపీ లక్ష్మి లింగయ్య, జడ్పీటీసీ సుధా రామస్వామి, తహశీల్దార్ శేఖర్, ఎంపీడీవో సంజీవ్‌రావు, ఎంఈవో భూమయ్య, డీఈ లక్ష్మణ్‌రావు, ఏఈపీఆర్ రాజ్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు హారిక భరత్, మంజుల, రంగు తిరుపతి, ఉప సర్పంచ్ సందీప్‌రెడ్డి, నాయకులు రాంమో హన్ రావు, బందెల ఉదయ్, నరేష్ గౌడ్, గుమ్ముల వెంకటేష్, శ్రీకాంత్‌రావు, పూదరి రమేష్, వెంకటస్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



వెల్గటూర్‌లో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాలరూరల్, జనవరి 30 : బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయ ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొ న్నారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూ ర్‌లో ఇజిఎస్ నిధులు రూ. 20 లక్షలతో నిర్మిం చిన నూతన గ్రామపంచాయితీ భవనాన్ని జ డ్పీచైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌తో కలిసి ప్రా రంభించారు. అనంతరం అనంతరం పాఠశాల ప్రహారీ, సీసీరోడ్లు, గంగమ్మ ఆలయం వద్ద సీ సీ రోడ్డు నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ లక్ష్మీ పూర్ గ్రామంలో రూ. 5 కోట్లతో అభివృద్ధి పను లు చేపట్టామని పేర్కొ న్నారు. రాష్ట్రంలో కేసీ ఆర్ హయాంలో ప్రతి వేసవిలో చెరువులు జ లకళను సంతరించుకు న్నాయని, నేడు చెరువు లు జలకళ లేక వెల వెలబోతున్నాయని విమ ర్శించారు. ఎస్సారెస్పీ నీ రు ఇతర ప్రాంతాలకు మళ్లించి జగిత్యాల నియో జకవర్గ చివరి గ్రామా లకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. జడ్పీచైర్‌పర్సన్ దావ వసంతసురేష్ మాట్లా డుతూ మిషన్‌కాకతీయ కార్యక్రమం ద్వారా భూగర్భజలాలు పెరిగాయన్నారు.

ప్రజలకు మార్పుకావాలని చెప్పిన కాంగ్రెస్ కరెంట్ కో తలతో మార్పు తెస్తుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వ రి, ఎంపీవో రవిబాబు, ఏఈ రాజమల్లయ్య, ఎంపీటీసీ సునీత, ఉపసర్పంచ్ రఘు, మం డల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాల ముకుం దం, గ్రామ, మండల నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.



గ్రామపంచాయితీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, జడ్పీచైర్‌పర్సన్

ఎరువుల కొరత లేదు

డివిజన్ వ్యవసాయాధికారి రమేష్

మల్లాపూర్, జనవరి, 30 : కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్ గ్రా మాల్లోని రైతులు సాగు చేసుకుంటున్న పంటలకు ఎరువు ల కొరత లేదని ఎవరు ఎలాంటి ఆందోళన చెద్దవద్దని డివి జన్ వ్యవసాయాధికారి రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని ఎరువుల దు కాణాలు, సోసైటీలను ఏవో లావణ్యతో కలిసి పరిశీలించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల కొరత ఉన్నదని చేస్తున్న ఆరోపణాలకు రైతులు ఆందోళన చెందన వసరం లేదన్నారు. కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్‌లోని గ్రామా ల్లో రైతులు ఇబ్బంది పడన వసరం లేదని అందరికి ఎరువు లు అందుబాటులో ఉన్నాయన్నారు. దుకణదారులు, సోసైటీ ల నిర్వహకులు తప్పకుండా ఈ పాస్ మిషన్‌ల ద్వారానే ఎరువులను విక్రయించాలని సూచించారు. ఏఈవోలు, సి బ్బంది, రైతులు, వ్యాపారస్థులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ రికార్డులు స్వాధీనం

బీర్‌పూర్, జనవరి 30: కొల్వాయి గ్రామ పంచాయతీ కా ర్యాలయంలో జరిగిన నిధుల దుర్వినియోగంపై మంగళవా రం డీఎల్‌పీవో శ్రీనివాస్ గ్రామ పంచాయతీ కార్యాలయా న్ని తనిఖీ చేశారు. విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదును తీసుకొని సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి, కంప్యూటర్ ఆపరేటర్‌ల నుంచి సంజా యిషీ లేఖలను తీసుకున్నారు. గ్రామ పంచాయతీలో పను లు చేయకుండానే 7లక్షల నిధులు దుర్వినియోగం చేశార ని గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రికార్డులు సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన రికార్డులను డీపీవోకు, కలెక్టర్‌కు పంపిస్తాననిపై అధికారులు బాధ్యులపై చర్యలు తీసుకుంటారని గ్రామస్థులకు తెలిపారు.

కార్పొరేటర్ జంగిలి సాగర్‌పై రౌడీషీట్

● భూకబ్జా కేసులో ఇద్దరికి బెయిల్ ● మరి కొందరిని విచారించిన పోలీసులు

కరీంనగర్ క్రైం, జనవరి 30 : భూకబ్జాలు, దౌర్జన్యాలకు సంబంధించిన ఫిర్యాదులపై అరెస్టు అయి ప్రస్తుతం జైలులో ఉన్న సీతారాంపూర్ కార్పొరేటర్ జంగిలి సాగర్‌పై పోలీసులు మంగళవారం రౌడీషీట్ తెరిచారు. తన భూమిలో అక్రమంగా రోడ్డు వేసి, తనను బెదిరించి 10 లక్షల రూపాయలు తీసుకున్నాడని, సీతారాంపూర్‌కు చెందిన రిటైర్డ్ టీచర్ తాటిపల్లి లింగారెడ్డి ఫిర్యాదుతో కరీంనగర్ 21వ డివిజన్ కార్పొరేటర్ జంగిలి సాగర్‌పై ఈ నెల 24న కొత్తపల్లి పోలీసు ఠాణాలో కేసు నమోదు చేసి, అదే రోజు జంగిలి సాగర్‌ను అరెస్టు చేసి జైలుకు తరలించారు. అప్పటి నుంచి జైలులోనే ఉన్న జంగిలి సాగర్ బెయిల్‌పై బయటకు వచ్చేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు తాజాగా కొత్తపల్లి ఠాణాలో రౌడీషీట్ తెరచారు. జంగిలి సాగర్ పలు క్రిమినల్ కేసుల్లో నిందితుడని, నేర ఘటనల్లో పాల్గొంటున్నాడని, అతనిపై 2011, 2022, 2023 లలో ఒక్కో కేసు, 2024లో రెండు కేసులు మొత్తం ఐదు కేసులు ఉన్నాయని, అతనిపై రౌడీషీట్ తెరవాలని ప్రతిపాదిస్తూ కొత్తపల్లి ఎస్ఐ కరీంనగర్ రూరల్ ఏసీపీకి పంపించగా ఈ మేరకు ఏసీపీ అనుమతి ఇచ్చారు. దీంతో కొత్తపల్లి ఎస్ఐ రౌడీషీట్‌ను తెరిచారు. జంగిలి సాగర్ కదలికలను నిత్యం గమనిస్తూ నిఘా ఉంచాలని ఏసీపీ ఆదేశించారు. భూకబ్జాలకు సంబంధించిన కేసులను దర్యాప్తు చేస్తున్న ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ పోలీసు అధికారులు మాత్రం వారి విచారణలో భూకబ్జా జరిగిందని నిర్ధారణకు వచ్చిన సందర్భంలో మున్సిపల్, రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ఆ కేసులకు సంబంధించిన పక్కా డాక్యుమెంట్ ఆధారాలను సేకరించి కోర్టుకు సమర్పిస్తున్నట్లు తెలుస్తోంది. భూకబ్జాలకు సంబంధించిన కేసులు, ఫిర్యాదులపై ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ పోలీసు అధికారులు దర్యాప్తు చేస్తున్నప్పటికీ దీనంతటిని పోలీస్‌కమిషనర్ మానిటరింగ్ చేస్తూ ఎప్పటికప్పుడు తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేస్తున్నారు. నిందితులు తప్పించుకోకుండా, త్వరగా బెయిల్ రాకుండా కఠినంగా చర్యలు తీసుకుంటూ పలు సెక్షన్‌లను జోడిస్తూ కేసులను స్ట్రాంగ్ చేస్తున్నారు. మరో వైపున ఫిర్యాదులు వెల్లువెత్తుతుండటంతో బాధితుల సంఖ్య కూడా రోజు రోజుకు పెరుగుతూనే ఉంది. బాధితులకు న్యాయం జరిగేలా, నిందితులు మళ్లీ ఇటువంటి నేరాలకు పాల్పడకుండా భయపడే విధంగా సీపీ చర్యలు చేపట్టి భూకబ్జాలపై ఉక్కుపాదం మోపడాన్ని ప్రజలు హర్షిస్తున్నారు.

● భూకబ్జాకు సంబంధించిన కేసులో ఈ నెల 17న అరెస్టు అయి కరీంనగర్ జిల్లా జైలులో ఉన్న కార్పొరేటర్ తోట రాములు, బీఆర్ఎస్ నాయకుడు చీటి రామారావులకు బెయిల్ లభించింది. మంగళవారం ఉదయం ఇద్దరు జైలు నుంచి విడుదలయ్యారు. ఈ నెల 17న ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు రెండుసార్లు పోలీసు కస్టడీకి తీసుకుని విచారించారు. కాగా భూకబ్జాలు, దౌర్జన్యాలపై వచ్చిన ఫిర్యాదులపై మంగళవారం కూడా పలువురిని పోలీసులు విచారించి కొంత సమాచారాన్ని సేకరించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థుల దుర్మరణం


మహేష్ (ఫైల్)


వంశీకృష్ణారెడ్డి(ఫైల్)

ఓదెల, జనవరి 30: మండలంలోని గోపరపల్లి శివారులో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంటర్ విద్యార్థులు మృతిచెందగా మరొకరు గాయపడ్డారు. గోపరపల్లికి చెందిన దాసరి వంశీకృష్ణారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లికి చెందిన జీల మహేష్ , సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లికి చెందిన పసెట్ల సంజయ్ ముగ్గురు మిత్రులు. ఈ ముగ్గురు ఈ నెల 29న సోమవారం బైక్‌పై కొలనూర్ వైపు వెళ్తుండగా అదుపు తప్పి రోడ్డు పక్కనున్న చెట్టుకు ఢీకొన్నారు. ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత సుల్తానాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వంశీకృష్ణారెడ్డి(20) మృతిచెందగా, మహేష్(17) కరీంనగర్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. సంజయ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు

ప్రమాదవశాత్తు బావిలో పడి గొర్రెల కాపరి మృతి

రుద్రంగి జనవరి 30: ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన రుద్రంగి మండలం మానాల శివారులో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన భాగయ్య (24) అనే అనే కూలి మానాల గ్రామానికి గొర్లు మేపేందుకు వచ్చాడు. గొర్లు మేపుతున్న క్రమంలో తాగు నీటి కోసం వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. సంఘటన స్థలానికి రుద్రంగి పోలీసులు చేరుకొని గజ ఈతగాళ్లతో మృతదేహాన్ని వెలికి తీశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ బాపిరెడ్డి తెలిపారు.

సర్పంచ్, ఉపసర్పంచ్ సస్పెన్షన్

పెగడపల్లి, జనవరి 30: మండలంలోని నామాపూర్ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ సంతోష్, పంచాయతీ కార్యదర్శి తిరుపతిలను నిధుల దుర్వినియోగం అభి యోగంలో సస్పెండ్ చేస్తూ కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మంగళవారం ఉత్తర్వులు జారీచేసినట్లు ఎంపీవో మహేం దర్ తెలిపారు. గ్రామంలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోరుబావులతో పాటు ఎంపీ, ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైట్లకు గ్రామపంచాయతీ నుంచి నిధులు డ్రా చేసి, నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డారని అదే గ్రామానికి చెందిన ముదుగంటి పవన్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు డీఎల్‌పీవో కనకదుర్గ ఇటీవల గ్రామానికి వచ్చి రికార్డులు పరిశీలించి విచారణ చేసి నోటీసులు జారీ చేశారు. పనుల కు సంబంధించి సరైన ఆధారాలు చూపించక పోవడంతో డీఎల్‌పీవో సమర్పించిన నివేదిక మేరకు సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శులను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీవో తెలిపారు.

బాలికపై అత్యాచారం

ధర్మపురి, జనవరి 30: పట్టణంలో బాలికపై కొల్లూరి అర్జున్ (21) అనే యువకుడు అత్యాచారం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణానికి చెందిన అర్జున్ ఇటీవల మైనర్ బాలికపై అత్యాచారం చేయగా ఆమె తల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు యువకుడిపై పోక్సో కేసు నమోదు చేశారు. ఈ సంఘటనపై జగిత్యాల డీఎస్పీ వెంకటస్వామి విచారణ జరిపారు. అర్జున్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ పంపించినట్లు ఎస్ఐ దత్తాత్రి తెలిపారు.

కిటకిటలాడిన కొండగట్టు

● సమ్మక్క భక్తులతో పోటెత్తిన అంజన్న క్షేత్రం ● దైవదర్శనం చేసుకున్న 50వేల మంది



అంజన్న ఆలయం ఎదుట భక్తుల కోలాహలం



క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

మల్యాల, జనవరి 30: కొండగట్టు అంజన్న క్షేత్రం మేడారం జాతరను తలిపించేలా మంగళవారం భక్త జనసంద్రంగా మారింది. మేడారంలో జరిగే సమ్మక్కసారక్క జాతర నేపథ్యంలో ముందుగా వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్నకు తొలి మొక్కులు తీర్చుకునేందుకు గాను ఆలయాలను దర్శించడం ఆనవాయితీగా వస్తుండడంతో సమ్మక్క సారక్క భక్తులు కొండగట్టుకు తరలివస్తున్నారు. దాదాపుగా యాభై వేలకు వరకు భక్తులు అంజన్న ను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కి రిసాయి. సోమవారం రాత్రికే కొండపైకి చేరుకున్న భక్తులు వేకువ జామునుంచే స్వామి వారి దర్శనానికి బారులుతీరారు. కొండంతా భక్తులతో రద్దీగా మారింది. ఆలయానికి వచ్చే మార్గాలు, కోనేరు పరిసరాలు భక్తులతో నిండిపోయాయి. అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారిని కూడా దర్శించుకున్నారు. భక్తుల రద్దీ రోజంతా కొనసాగింది. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో వెంకటేష్, ఏఈవో బుద్ది శ్రీనివాస్, పర్యవేక్షకులు సునీల్, శ్రీనివాస్‌శర్మ, ఎస్సైలు అశోక్, కుమార స్వామి ఇతర అధికారులు పర్యవేక్షించారు. వందలాది వాహనాలతో ఘాట్‌రోడ్డు, జేఎన్‌టీయూ మార్గం నిండిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

● ఆర్జిత సేవలతో ఇబ్బందులు..

వేలాదిగా తరలివస్తున్న భక్తుల రద్దీ నేపథ్యంలో మంగళవారం, శనివారం రోజుల్లో కొద్దిరోజుల పాటు వాహనపూజలు, అభిషేకాలను కొనసాగిస్తుండడం తో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహన పూజలకు వచ్చే వాహనాలతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అలాగే ఆలయం లో అభిషేకాలతోనూ భక్తులకు అసౌకర్యం నెలకొం ది. ముందుగానే దేవ స్థానం అధికారులు సమాచారం అందించి రద్దీ రోజుల్లో ఇబ్బందులు కలగకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.

కొనసాగుతున్న జేఈఈ మెయిన్ పరీక్షలు

తిమ్మాపూర్, జనవరి 30: తొలివిడత జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ (జేఈఈ మెయిన్) పేపర్-1 పరీక్షలు మంగళవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెండు పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగింది. మండలం కేంద్రంలోని ఐయాన్ డిజిటల్ జోన్, శ్రీ చైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, పరీక్ష కేంద్రాల్లో రెండు సెషన్‌లలో పరీక్ష నిర్వహించారు. ఉదయం 9 నుంచి 12గంటల మొదటి సెషన్‌లో 827మందికి 815 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 12మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఆరు గంటల వరకు జరిగిన రెండో సెషన్‌లో 634 మందికి 620మంది విద్యార్థులు హాజరు కాగా 14మంది పరీక్షకు హాజరు కాలేదని ఎన్‌టీఏ సిటీ కోఆర్డినేటర్ లలితకుమారి తెలిపారు.



హాల్‌టికెట్‌ను తనిఖీ చేస్తున్న సిబ్బంది

స్వచ్ఛతలో తహెర్‌కొండాపూర్ ఆదర్శం



పారిశుధ్య సిబ్బందితో మాట్లాడుతున్న యునిసెఫ్ జిల్లా సమన్వయకర్త

కరీంనగర్ రూరల్, జనవరి 30: స్వచ్ఛతలో మండలంలోని తహెర్‌కొండాపూర్ గ్రామం ఆదర్శవంతంగా ఉందని ఐదు జిల్లాల శిక్ష ణ బృందం సభ్యులు అన్నారు. సోమ, మంగళవారాల్లో తహెర్‌కొండా పూర్, చర్లబూత్కూర్ గ్రామాల్లో యూనిసెఫ్ సభ్యులు, ఐదు జిల్లాల శిక్షణ బృందం సభ్యులు పర్యటించి ప్రజెంటేషన్ అందించారు. కొమురంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్ జిల్లాల నుంచి మండల పంచాయతీ అధికారులు, ఏబీఎం కన్సల్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో కూడిన 73 మంది సభ్యుల బృందం, యూనిసెఫ్ జిల్లా సమన్వయకర్త కిషన్‌స్వామి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల రక్షణ, ఆరోగ్యం విషయాలపై రెండురోజుల శిక్షణ కార్యక్ర మంపై తహెర్‌కొండాపూర్, చర్లబూత్కూర్ గ్రామాలను సందర్శించా రు. తహెర్‌కొండాపూర్‌లో మరుగుదొడ్లు, చెత్త నిర్వహణ, మురికినీటి నిర్వహణ, షెడ్డు నిర్వహణ, అంగన్వాడి, మొక్కల పెంపకాన్ని పరిశీలించి, ప్రజెంటేషన్ అందించారు. చర్లబూత్కూర్‌లో పారిశుధ్య కార్మికులతో చర్చించారు. యునిసెఫ్ వాష్ కన్సల్టెంట్ ఫణీంద్రకు మార్, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, ఎంపీవో జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్ మమత, మారుతి పాల్గొన్నారు.

ఆటో నుంచి పడి కంప్యూటర్ ఆపరేటర్ మృతి

ధర్మపురి, జనవరి 30: ధర్మపురి మండలంలోని బూరుగుపల్లె వద్ద ఆటో నుండి కింద పడి మ్యాన సంతోష్ (30) అనే కంప్యూటర్ ఆపరేటర్ మంగళవారం మృతి చెందాడు. స్థానిక హనుమాన్‌వాడకు చెందిన సంతోష్ వెల్గటూర్ మండల ప్రజాపరిషత్ ఆఫీస్‌లో డేటా కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఉదయం విధులు నిర్వర్తించేందుకు సంతోష్ ఆటోలో బయలుదేరాడు. బూరుగుపల్లె వద్దకు చేరుకున్న ఆటో డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి సడెన్‌గా బ్రేక్ వేయడంతో అదుపు తప్పి అందులో ఉన్న సంతోష్ కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆయనను 108 అంబులెన్స్ ద్వారా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ తరలించారు. సంతోష్ పరిస్థితి విషమించి మధ్యాహ్నం మృతి చెందాడు. మృతుని భార్య మ్యాన సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దత్తాత్రి తెలిపారు.

బైపాస్ డిజైన్ మార్చాలి



రైతులతో మాట్లాడుతున్న అధికారులు

మెట్‌పల్లి, జనవరి, 30: బైపాస్ రోడ్డు నిర్మాణంలో విలువైన వ్యవసాయ భూములను కోల్పోయి వీధిపాలవుతున్నందున డిజైన్ మార్చేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కేంద్రం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని రైతులు ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. మండలంలోని బండలింగాపూర్, వెల్లుల్ల, మేడిపల్లి గ్రామాలకు చెందిన రైతులు విలువైన వ్యవసాయ భూములు ఇచ్చేది లేదంటూ భూ సర్వేను నిలిపివేయాలని కొన్ని రోజుల కిందట రిలే దీక్షలను రైతులు చేపట్టారు. దీంతో రైతుల సమస్యలను తెలుసుకోవడానికి మంగళవారం ఆర్డీవో మధు కార్యాలయానికి పిలిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైపాస్ రోడ్డులో విలువైన సాగు భూములు కోల్పోయి తీవ్రంగా నష్టపోతామన్నారు. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములను తీసుకుంటే జీవనోపాధి కోల్పోయి ఎలా బతకాలని అధికారులను ప్రశ్నించారు. జాతీయ రహదారుల అధికారులు రైతులను పిలిపించి పరిహారం ఎక్కువ ఇప్పించే ప్రయత్నం చేస్తామని సర్వేను కొనసాగించేందుకు సహకరించాలని కోరారు. దీంతో రైతులు ఈనెల 5తేదీ వరకు సర్వేను నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్, జాతీయ రహదారి అధికారలు, ఆయా గ్రామాల బాధిత రైతులు పాల్గొన్నారు.

అత్యాచారయత్నం కేసులో నిందితుడికి జైలు

కరీంనగర్ లీగల్, జనవరి 30: బాలికపై అత్యాచార యత్నానికి ఒడిగట్టిన కేసులో నిందితుడైన తాళ్ళపల్లి శంకరయ్య (45)కు ఐదు సంవత్సరాల జైలు శిక్ష, వేయి రూపాయల జరిమానా విధిస్తూ కరీంనగర్ రెండో ప్రత్యేక పోక్సోకోర్టు ఇన్‌చార్జి న్యాయమూర్తి శ్రీవాణి మంగళవారం తీర్పునిచ్చారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆరెల్లి రాములు కథనం మేరకు జగిత్యాల వెల్గటూర్ మండలం ఎండపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు బతుకుదెరువు కోసం చొప్పదండి గ్రామానికి వచ్చి కూలి పనిచేస్తూ జీవిస్తున్నారు. వీరికి ఒక అమ్మాయి, ఒక అబ్బాయి ఉన్నారు. 2020 జూలై 15న ఉదయం భార్యాభర్తలు కూలి పనికి వెళ్లగా ఇద్దరు పిల్లలు ఇంటి వద్దనే ఉన్నారు. వీరిఇంటి పక్కన ఉండే తాళ్ళపల్లి శంకరయ్య మధ్యాహ్నం బాలిక (9)ని తన ఇంట్లోకి తీసుకెళ్లి ఆమెపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. ఆ సమయంలో బాలిక తమ్ముడు అక్కడికి వచ్చి అది చూసి అరవడంతో ఆమెను వదిలి శంకరయ్య పారిపోయాడు. ఈ సంఘటనపై బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి చొప్పదండి ఎస్ఐ వంశీకృష్ణ శంకరయ్యపై కేసు నమోదుచేసి దర్యాప్తు జరిపారు. కేసు విచారణలో సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి శ్రీవాణి నిందితుడైన శంకరయ్యకు జైలుశిక్ష, జరిమానా విధించారు.

శాస్త్రీయ కళల పరిరక్షణకు కృషి చేస్తాం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - రాజన్న క్షేత్రంలో ఘనంగా త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు ప్రారంభం





ఆరాధనోత్సవాలను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పంచరత్న గానం వినిపిస్తున్న కళాకారులు

వేములవాడ, జనవరి 30: శాస్త్రీయ కళలను పరిరక్షించి ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లడానికి కృషిచేస్తామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం ఉదయం త్యాగరాజస్వామి వారి 71వ ఆరాధన ఉత్సవాలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శాస్త్రీయ కళల పరిరక్షణకు, మన సంస్కృతిని ప్రతిబింబించేదుకు ఇలాంటి ఉత్సవాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మన సంస్కృతి, కళల పరిరక్షణకు ప్రభుత్వం తరపున తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వం లో త్వరలోనే వీటీడీఏ సమావేశం నిర్వహిస్తామని, పదేళ్లుగా ఆగిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభిస్తామన్నారు. అంతకుముందు ఉదయం ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలోని అర్చకుల బృందం స్వస్తిపుణ్యవచనము చేసి త్యాగరాజ స్వామి చిత్రపటంతో నగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆరాధనోత్సవాల వేదికపై త్యాగయ్య చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించగా, రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన గావించి ఆరాధనోత్సవాలను ప్రారంభించారు. తొలిరోజు కార్యక్రమాలలో భాగంగా తొలుత ఉదయం పాలెపు లక్ష్మణమూర్తి త్యాగరాజస్వామివారి జీవిత విశేషాలను వివరించగా, వి. జ్యోత్స్న లక్ష్మి, ఎం. సువర్ణ, నరహరిశర్మ, హెచ్. సతీష్, మంజుల, రేవతి, సునీత, కళ బృందము పంచరత్న గానం వినిపించారు. స్వర్ణలత, భాగవతారిణి హరికథా గానం చేయగా పద్మప్రియ సంగీత కచేరితో అల రించారు. గుమ్మడి జనార్దన్, వాణి సితార సోలో కచేరి, జె. ఉమాదేవి సంగీత కచేరితో ఆకట్టుకున్నారు. మంగళంపల్లి స్వర్ణలత శాస్త్రీయ సంగీత కచేరి, జి. రేఖ బృందం నృత్య ప్రదర్శన చేయగా, దుర్గా భవాని నాట్యమండలి వారు భక్త తులసీదాస్ చరిత్ర పౌరాణిక నాటకంతో ఆకట్టుకున్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి డి కృష్ణప్రసాద్, ఉత్సవాల ఇన్‌చార్జి కే రామయ్యశర్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడి మృతి

చందుర్తి, జనవరి 30: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వృద్ధుడు సోమవారం రాత్రి మృతి చెందిన సంఘటన మండలంలోని జోగాపూర్ గ్రామం లో జరిగింది. గ్రామస్థుల పోలీసుల కథనం ప్రకారం సుతారి లచ్చిరెడ్డి (62) అనే వృద్ధుడు ఈ నెల 23న పొలం వద్ద నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్నాడు. గ్రామ శివారులోని శివాజీ విగ్రహం సమీపంలో మూడపల్లి చెందిన మరో వ్యక్తి ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా చికిత్స పొందుతూ లచ్చిరెడ్డి మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

ద్విచక్ర వాహనదారులపై దాడి... కేసు నమోదు

కరీంనగర్ క్రైం, జనవరి 30: కరీంనగర్ రాజీవ్‌చౌక్‌లో సోమవారం రాత్రి ద్విచక్ర వాహనదారులపై దాడికి పాల్పడిన ఎండీ షాబాద్, ఎండీ సాహిల్‌లపై కేసు నమోదు చేశామని కరీంనగర్ ఒకటో ఠాణా పోలీసులు తెలిపారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన శానగొండ విమలాచారి, వేములవాడ రమేష్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా రాజీవ్‌చౌక్‌లో ఒక ఒక ఆటో ఢీకొట్టింది. ఆటో డ్రైవర్‌ను ఎందుకు ఢీకొట్టావని అడిగినందుకు ఇద్దరిపై ఆటోలో ఉన్న ఇద్దరు వ్యక్తులు కర్రతో తలపై దాడిచేశారు. ఈ ఘటనపై అర్ధరాత్రి ఇరువర్గాల మధ్య గొడవ జరగగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చెదరగొట్టారు. బాధితుల ఫిర్యాదుతో నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

బాల కార్మికుడి గుర్తింపు

-యజమానిపై కేసు నమోదు

కరీంనగర్ క్రైం, జనవరి 30: కరీంనగర్ వాసవిస్ట్రీట్‌లోని మాన్సి ఫాషన్ రెడీమేడ్ షాపులో పనిచేస్తున్న రాజస్థాన్‌కు చెందిన బాల కార్మికుడు (14)ను గుర్తించిన పోలీసులు యజమాని కమలేష్కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆపరేషన్ స్మైల్ తనిఖీల్లో భాగంగా మంగళవారం తనిఖీ బృందం వెళ్లగా షాపులో బాలుడుని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాలుడిని చేరదీసి సీడబ్ల్యూసీ ఎదుట హాజరుపరిచామని తెలిపారు.

జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు

నలుగురు నిందితుల రిమాండ్

మెట్‌పల్లి, జనవరి 30: జల్సాలకు అలావాటు పడి డబ్బులు సరిపోక పోవడంతో సులువుగా డబ్బులు సంపాదించాలని వ్యవసాయ మోటార్లు, ట్రాక్టర్ ట్రాలీ దొంగతనాలకు పాల్పడిన నలుగురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మెట్‌పల్లి పోలీసుస్టేషన్‌లో సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై చిరంజీవితో కలిసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మండలంలోని పాటిమీది తండాకు చెందిన గుగ్లావత్ నరేష్, జరుపుల ప్రకాష్, గుగ్లావత్ రవిలాల్, గుగ్లావత్ అనిల్ జల్సాలకు అలావాటు పడి మద్యానికి బానసయ్యారు. వీటికి డబ్బులు సరిపోకపోవడంతో మూడు నెలల నుంచి మండలంలోని జగ్గసాగర్, ఆత్మకూర్, వెల్లుల్ల గ్రామాలతో పాటు మల్లాపూర్ పరిసర ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. 2023 నవంబరు 10న ఆత్మకూర్‌లోని వ్యవసాయ మోటార్లు దొంగతనం చేద్దామని వెళ్తుండగా గ్రామంలో ట్రాక్టర్ ట్రాలీని దొంగలించారు. గ్రామ శివారులోని పొలాల పొదల్లో దాచి పెట్టి, రెండు వ్యవసాయ మోటార్లను దొంగలించి ట్రాలీ వద్ద దాచిపెట్టారు. 12 రోజుల తర్వాత మల్లాపూర్ మండలంలోని రాఘవపేటలోని నాలుగు వ్యవసా య మోటర్లు, ఈనెల 10న వెల్లుల్ల శివారులోని రెండు మోటర్లను అప హరించారు. మళ్లీ ఈనెల 23న ఆత్మకూర్‌లోని మూడు వ్యవసాయ మోటార్లు దొంగలించారు. దొంగిలించిన మోటర్లను నిజామాబాద్‌లో అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయని తెలుసుకొని ఈనెల 30న బయలు దేరారు. సీఐ లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు ఎక్స్ రోడ్డు వద్ద ఎస్సై చిరంజీవి తన సిబ్బందితో నిందితులను పట్టుకున్నారు. వారినుంచి ట్రాక్టర్ ట్రాలీ, 11 వ్యవసాయ మోటర్లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. నిందితులను పట్టుకున్న ఎస్సై, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.



నిందితుల అరెస్ట్ చూపుతున్న డీఎస్పీ, సీఐ

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ రావు

కోరుట్ల, జనవరి 30 : కోరుట్ల మున్సిపల్ పరిధిలోని పారిశుధ్య కార్మికులతో పాటు వివిధ శాఖల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ వద్ద కార్మికులు మూడు నెల నుంచి జీతాలు రావడం లేదని ఆందోళనకు సిద్ధ పడ్డారు. విషయం తెలుసుకొని అక్కడి చేరుకున్న నర్సింగ రావు సమస్యలు తెలుసుకుని స్థానిక కమిషనర్ రాజేశ్వర్‌తో పాటు మున్సిపల్ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యను వివరించారు. సమస్య పరిష్కారం చేసి కార్మికులకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్మికులతో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు అందుతాయని ఆందోళన చెందవద్దని బరోసాను అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, నాయకులు మధు, లింగం, సేనాపతి రాజు, ప్రవీణ్, నర్సంయ్య పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కును సద్వినియోగం చేసుకోవాలి

డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి



ఇన్సూరెన్స్ చెక్కును అందిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి

ధర్మపురి, జనవరి 30: వివిధ కారణాలతో మృతి చెందిన పీఏసీఎస్ సభ్యులకు కేడీసీసీ బ్యాంక్ ద్వారా వచ్చిన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా చెక్కును సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి కోరారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తీగలధర్మారం గ్రామానికి చెందిన జనికె రాంరెడ్డి భార్య సునీతకు రూ 2 లక్షలు ఇన్సూరెన్స్ చెక్కును మంగళవారం ఆయన అందించారు. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంక్‌లో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ చేసుకోవాలని అన్నారు. బ్యాంక్ ఖాతాదారుడు ఇన్సూరెన్స్ కలిగి ఉంటే ప్రమాదాలు, ఆపద సమయంలో ఎంతో ఉపయోగప డుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ ధర్మపురి బ్రాంచ్ మేనేజర్ శ్రీలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మి, ధర్మపురి పీఏసీఎస్ సీఈవో రాజేష్ పాల్గొన్నారు.

ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడిగా 'గుర్రాల'



ప్రవీణ్‌కు నియమాక పత్రం అందిస్తున్న జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, జనవరి 30 : కాంగ్రెస్ ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడిగా గుర్రాల ప్రవీణ్‌ను నియమిస్తూ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్ మంగళవారం ప్రకటించగా నియమాక పత్రాన్ని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అందించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకారం అందించిన జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు, జిల్లా అధ్యక్షుడు గడ్డం వెకటేష్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌ను మాజీ మున్సిపల్ చైర్మెన్ శీలం వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు ఆడెపు మధు, సత్యనారాయణ గౌడ్, వెంకటస్వామి, మచ్చ కవిత, సత్యనారాయణలతో పాటు పలువురు అభినందించారు.

కరోనా కాలంలో సర్పంచ్‌ల సేవలు అభినందనీయం



వెల్గటూర్‌లో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మి

వెల్గటూర్, జనవరి 30: కరోనా వంటి కష్ట కాలంలో గ్రామాలలో సర్పంచ్‌లు చేపట్టిన కార్యక్రమాలు, సేవలు అభినందనీయమని ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ సుధారాణి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మి అధ్యక్షతన బ్లాక్ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్ (బీపీడీపీ) 2024-25 సంవత్సరానికి గాను ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల మండల స్థాయి అధికారుల నుంచి గ్రామాలలో చేపట్టాల్సిన పనుల గురించి ఆరా తీశారు. పనులకు అంచనా విలువను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. 2024-25 సంవత్సరానికి స్టేట్ ఫైనాన్స్ కమిషన్ (ఎస్ఎఫ్‌సీ) టైడ్ గ్రాంట్ కింద రూ.21,51,378లు అన్ టైడ్ గ్రాంట్ కింద రూ. 12,90,827లకు గ్రామ పంచాయతీల వారీగా ప్రణాళికలు తయారు చేయుటకు సమావేశంలో చర్చించారు. గ్రామ స్థాయిలో అవసరమైన పనులను ప్రతిపాదించుటకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలను కోరారు. అనంతరం సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనున్న సందర్భంగా వారిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ చర్యలు హర్షణీయం

రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి

కోరుట్ల రూరల్, జనవరి 30 : మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలను పున ప్రారంభించడానికి సిఫారస్ కమిటీని ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

మూసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించాలని కోరుతూ రైతులు ధర్నాలు, రాస్తారోకోలు, పాదయాత్రలు చేసిన విషయం తెలిసిందే అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలు తెలుసుకొని చక్కర కర్మాగారాలను పునరుద్ధరణ చేయడానికి కమిటిని ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

ఉత్తమ ఉద్యోగులకు అభినందనలు

మల్లాపూర్, జనవరి, 30 : గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డుల అందుకున్న ఉద్యోగులను తోటి ఉద్యోగులు అభినందించారు. మంగళవారం మండలం లోని మొగిలిపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులను వారు శాలువలతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయుడు వృక్షశాస్త్ర విభాగంలో పరిశోధన చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టర్ రెట్ పొందిన చింతకింది ఉదయ్, రెవెన్యూశాఖ ఉద్యోగి మద్దెల నగేష్, ట్రాన్స్‌కో ఉద్యోగి విష్ణులకు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, తోటి ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ కట్టడాల తొలగింపు

రాయికల్, జనవరి 30: రాయికల్ పట్టణంలోని జగిత్యాల రోడ్డులో అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు మంగళవారం తొలగించారు. అనుమతులు లేకుండా భవనాలు నిర్మిస్తే కూల్చివేస్తామని కమిషనర్ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటి, హరీష్, రజాక్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ గాంధీ అడుగుజాడల్లో నడవాలి



మెట్‌పల్లిలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, జనవరి 30 : ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలని పలువురు వక్తలు అన్నారు. గాంధీ వర్ధంతి మంగళవారం పట్టణంలోని వివిధ వార్డులలో పట్టణ వాసులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జువ్వాడి భవనంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణంలోని గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం, వాసవి మహిళ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు కొంతం రాజం, రత్నాకర్, సత్యనారాయణ గౌడ్, సత్యపాల్, కవిత, భూమయ్య, గంగాధర్, రంజిత్, వెంకటస్వామి పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్ : దేశ స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరిస్తూ బల్దియా కార్యాలమంతో పాటు జగిత్యాల పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అహింస, శాంతి అనే ఆయుధాలతో మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గొప్ప యోధుడు మాహాత్మ గాంధీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జగదీష్, నవీన్, నాయకులు శంకర్, శేఖర్, వెంకటి, అడిషనల్ ఎస్పీలు భీమ్‌రావు, జనార్దన్‌రెడ్డి ఉన్నారు.

కోరుట్ల రూరల్ : మండలంలోని అయా గ్రామాలలో గాంధీ వర్ధంతి వేడుకల ను గ్రామస్థులు నిర్వహించారు. గ్రామంలోని గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లను అర్పించారు. ఆయా కార్యక్రమాలలో గ్రామ ప్రజా ప్రతినిదులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కొడిమ్యాల : మండలంలోని సంద్రల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతిని ప్రదానోపాధ్యాయుడు ఏనుగు ఆదిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఆయన దేశం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిర్మాలాపూర్ కాంప్లెక్స్ ప్రదానోపాధ్యా యురాలు జ్యోత్స్న దేవి, ఉపాధ్యాయులు స్వర్ణ, రజిత విద్యార్థులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ వర్ధంతిలో నాయకులు

పెగడపల్లి : జాతిపిత మహాత్మగాంధీ ఆశయసాదనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మల్యాల సీఐ దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు. గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్. ఐ సతీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాయికల్: రాయికల్ పట్టణంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ వర్ధంతి నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేని నివాళులు అర్పించారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజరెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ కొయ్యడి మహిపాల్, ఎద్దండి భూమారెడ్డి, దివాకర్, యూత్ అధ్యక్షుడు బత్తిని నాగరాజు, రమేష్, గన్నవరం ప్రభాకర్, షాకీర్, గంగాధర్, మున్నా, రవి, బత్తిని భూమయ్య పాల్గొన్నారు.



గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాయలంలో మహాత్మా గాంధీ వర్ధంతి పార్టీ కోరుట్ల నియోజక వర్గం ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి ఆయన పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. బ్రిటిష్ సామ్రాజ్య పాలన విముక్తి కోసం అహింస మార్గంతో పోరాడి సాధించిన గొప్ప నేత మహాత్మా గాంధీ అని అన్నారు. నివాళులర్పించి వారిలో నాయకులు జువ్వాడి కృష్ణారావు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.



కోరుట్లలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి : స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో మహనీయుల త్యాగాల తోనే దేశం సురక్షితంగా ఉంటుందని మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు అన్నారు. మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మెట్‌పల్లిలోని జాతీయ రహదారిపైన గల గాంధీ విగ్రహానికి, వాసవి విద్యా కమిటీలోని గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి, కమిటీ అధ్యక్షుడు పడిగెల శ్రీనివాస్‌లతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు దొంతుల రాజు, కోట సుమాన్, కోశాధికారి దొంతుల లక్ష్మినారాయణ, వాసవి విద్యా కమిటీ ప్రధాన కార్యదర్శి సదాశివకుమార్, కోశాధికారి శివకుమార్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్ : మహాత్మా గాంధీ వర్ధంతి మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో సర్పంచు జరుపుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. గ్రామంలోని గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం కుష్టు వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామస్థులచే సీహెచ్‌సీ వైద్యురాలు కృష్ణవేణి వ్యాధి నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఉపసర్పంచు విజయ్, కార్యదర్శి నిజాముద్దీన్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు వీరే

ధర్మపురి, జనవరి 30: మండలంలోని 25 గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. సర్పంచుల పదవీకాలం ఫిబ్రవరి 2 వరకు ముగుస్తుండగా సర్పంచులకు బదులుగా ప్రభుత్వ ప్రత్యేక అధికారులను నియమించింది. వీరిలో డి. నరేష్ (ఆకుసాయిపల్లె), సయ్యద్ ముకరం (ఆరెపల్లి), పి. శాంతిశ్రీ (బోదరి నక్కలచెరువు గూడెం), వెంకటేష్ (బురుదేశిపల్లె), మౌనిక (బూరుగుపల్లె), రాజేందర్‌రెడ్డి (దమ్మన్నపేట), చలపతి (దొనూర్), సతీష్ (దొంతాపూర్), భువనేశ్వర్ (దుబ్బలగూడెం), అజయ్ కుమార్‌రెడ్డి (గాదెపల్లి) ఉన్నారు. అలాగే ఎం. ధరణి (గోవింద్‌పల్లె), ప్రవీణ్ కుమార్ (జైనా), జి. సుమన్ (కమలాపూర్), మనోరమ (కోసునూర్‌పల్లె), వెంకటేషం (మగ్గిడి-ఎడపల్లి), వివేకానంద (నాగారం), రాజేంద్రప్రసాద్ (నర్సయ్యపల్లె), క్రిష్ణచైతన్య (నేరెళ్ల), నరేష్‌కుమార్ (పెద్దనక్కలపేట), మహేష్ (రాజారం) ఉన్నారు. ఎం. శోభన్‌బాబు (రామయ్యపల్లె), ఎన్. లక్ష్మణ్‌రావు (రాయపట్నం), సమత తీగల ధర్మారం), సాజిద్ (తిమ్మాపూర్), ఎస్. మహేష్ (తుమ్మెనాల) ఉన్నారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులుగా పంచాయితీరాజ్, హెల్త్, రెవెన్యూ, అగ్రికల్చర్, వెటర్నరీ, ఆర్‌అండ్‌బీ, మిషన్ భగీరథ, ఇరిగేషన్ శాఖలకు చెందిన గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులను నియమించారు

పెగడపల్లి : సర్పంచుల పదవీకాలం ముగుస్తున్నందున ప్రతి గ్రామ పంచాయతీ ఒక ప్రత్యేకాధికారిని నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని బతికెపల్లికి కె.హరిబాబు ఏఈ, పెగడపల్లికి ఎం. మహేందర్ ఎంపీవో, మద్దులపల్లికి డి.శ్రీనివాస్ సూపర్‌వైజర్, నంచెర్లకు శంషేర్ అలీ ఏఈ, సుద్దపల్లికి ఎం.ఏ.ఫారూక్ తహసీల్దార్, అయిత్‌పల్లికి జె.పుల్లయ్య ఎంపీడీవో, నందగిరికి కీర్తిమ ఏఈ, నామాపూర్‌కు విష్ణువర్దన్ నాయబ్ తహసీల్దార్, వెంగళాయిపేటకు పద్మ డిప్యూటీ ఎఫ్‌ఆర్‌వో, లింగాపూర్‌కు కె.చక్ర దర్ సూపరింటెంట్, రాములపల్లి మహేశ్వరి సూపర్‌వైజర్, ఆరవెల్లికి సుబద్ర సూపర్ వైజర్, ఎల్లాపూర్‌కు నవీద్ ఏఈవో, దోమలకుంటకు మల్లేశం ఏఈవో, ల్యాగలమర్రికి సరోజన ఏఈవో, ఏడుమోటలపల్లికి శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్, రాజారాం పల్లికి ఆంజనేయులు సీనియర్ అసిస్టెంట్, కీచులాటపల్లికి శ్రీనివాస్ ఎంఆర్.ఐ, దేవికొండకు కె.మనోహర్ జూనియర్ అసిస్టెంట్, నామాపూర్‌కు మనీష్ కుమార్ జూనియర్ అసిస్టెంట్, రామబద్రునిపల్లికి అనీల్ ఎం.ఆర్.ఐ, వెంకయ్యపల్లికి స్వామి వార్డెన్, శాలపల్లికి తిరుపతి టైపిస్టులకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

సంక్షిప్త సమాచారం

పెగడపల్లి: వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పెగడపల్లి ఎస్ఐ సతీష్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవా లలో భాగంగా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదే శాల మేరకు విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. సదస్సులో ప్రధానోపాధ్యాయులు శారద, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్: వరి పంటలో కాండం తొలిచే పురుగుల ఉధ్రుతి నివారణపై రైతులు చర్యలు తీసుకోవాలని ప్రాంతాయ పరిశోధన స్థాన శాస్త్రవేత్తలు గోన్య నాయక్, బలరాం, రవిలు రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని సంగెం, నాగులపేట, చిన్న మెట్‌పల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి నాగమణితో కలిసి వరి, మిర్చి పంటను పరిశీలించారు. రైతులకు జాగ్రత్తలు సూచించారు. ఏఈవో నరేష్, గ్రామ సర్పంచ్‌లు బాస్కర్ రెడ్డి, చెప్యాల నర్సయ్య, రైతులు కమాలకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కొడిమ్యాల : మండలంలోని తిప్పయ్యపల్లి గ్రామ సర్పంచు మ్యాకల లతమల్లేశం యాదవ్‌ను, ఉప సర్పంచు దర్మేందర్‌ను గ్రామ పంచాయతీ కార్యాలయంలో పదవీ కాలం ముగుస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం గ్రామస్థులు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, రేషన్ డీలర్లు, పంచాయతీ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

●మండలంలోని పూడూర్ పాఠశాలలో 2006-2007 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థి ఆస్నా పాఠశాల అవసరాలకు మంగళవారం బీరువాను అందించారు. విద్యార్థినిని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

జగిత్యాల టౌన్ : తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గా ఇటీవల నియమితులైన డాక్టర్ శివరాం ప్రసాద్ సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా డీఎంఈకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సైఫ్, సూపరింటెండెంట్ రాములు తదితరులు ఉన్నారు.

మల్యాల: అయోధ్యలో కొలువుదీరిన అయోధ్య రాముని ఒడిబియ్యంను మండలంలోని మద్దుట్లలో ఇంటింటికి అందజేశారు. రాముని ప్రాణ ప్రతిష్టకు ముందు గ్రామం నుంచి రైతుల నుంచి సేకరించిన ఒలిచిన అక్షింతలను స్థానిక విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్యకు తీసుకెళ్లి శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌కు అందజేశారు. దీంతో అక్కడి ట్రస్ట్ అందజేసిన ఒడిబియ్యం, ప్రసాదాలను తీసుకువచ్చి గ్రామంలో పంపిణీ చేశారు. విశ్వహిందూ పరిషత్ నేతలు పరమేష్ పాల్గొన్నారు

కొడిమ్యాల: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆవరణలో నిర్మిస్తున్న వంట గది నిర్మాణానికి సంబంధిత కాంట్రాక్టర్ సహకరించటం లేదని పీఆర్ ఏఈఈ చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం పీఆర్‌ఏ ఈఈ మాట్లాడుతూ అధికారులు పట్టించుకోవటం లేదనటంలో వాస్తవం లేదన్నారు.

●మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రోసీడింగ్ ఆర్డర్ లేకుండా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను సంబంధిత కాంట్రాక్టర్ బిల్లులు రాని కారణంగా మంగళవారం కొన్నింటిని తొలింగించారు. మండల ఎంపీపీ ఎలాంటి ప్రోసీడింగ్ లేకుండా ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ఏర్పాటు చేయగా కాంట్రాక్టర్ తొలిగిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై ఎంపీపీ మాట్లాడుతూ గ్రామా అభివృద్ధిలో భాగంగా హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశామన్నారు. బిల్లుల చెల్లింపులో ఆలస్యం జరిగింది వాస్తవమే అన్నారు. బిల్లులు చెల్లిస్తామన్నప్పటికి తొలిగిస్తున్నారన్నారు.

కోరుట్ల : పట్టణంలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థిని జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో ప్రతిభ కనపరిచినట్లు ప్రిన్సిపల్ వెంకటేష్ మంగళవారం తెలిపారు. భద్రాదీ కొత్తగూడెంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో పాఠశాలకు చెందిన విద్యార్థిని పాల్గొన్ని ప్రతిభ కనపిరిచినట్ల ఆయన తెలిపారు. అండర్ 10 అథ్లెటిక్ విభాగంలో 5వ తరగతి చదువుతున్న కోట పూజిత లాంగ్ జంప్‌లో మొదటి స్థానించినట్లు వెంటకటేష్ తెలిపారు.

మల్యాల: కొత్తపల్లి మండలం చింతకుంటలోని గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న మండలంలోని మ్యాడంపల్లికి చెందిన జనుప అక్షిత(17) సోమవారం మృతి చెందగా ఆమె నేత్రాలను మంగళవారం ఆమె కుటుం బసభ్యులు దానం చేశారు.

రాయికల్ : రాయికల్ మున్సిపల్ సమావేశం మంగళవారం జరుగునుండగా కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ సంతోష్‌కుమార్ తెలిపారు. చైర్మన్, సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు ఎవరూ హాజరు కానందున సమావేశాన్ని వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

గొల్లపల్లి: గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్‌లోని గాంగేయ టెక్నో స్కూల్‌లో 4వ తరగతి చదువుతున్న వరుణ్ తేజ కరాటే, కుంగ్‌పూ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించాడు.

మాజీ రాష్ట్రపతి కుమార్తె పూజలు

రాయికల్, జనవరి 30 : రాయికల్ పట్టణంలోని త్రికూటాలయంలో మాజీ రాష్ట్రపతిగా పని చేసిన నీలం సంజీవరెడ్డి కుమార్తె అమరావతి, మనుమరాలు రాధిక మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారిని సత్కరించారు. వీరి వెంట రాయికల్ పట్టణ ప్రముఖులు ఉన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వ్రతం

మెట్‌పల్లి, జనవరి, 30 : మెట్‌పల్లి పట్టణంలోని పెద్దమ్మ ఆలయంలో సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి, సౌభాగ్య కాత్యాయని దేవి వ్రతాలను మహిళలు ఘనంగా నిర్వ హించారు. మంగళవారం పట్టణంలోని పెద్దమ్మ ఆలయంలో ఉదయం నుంచి శ్రీవల్లి దేవసేన, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు క్షీరాభిషేకం, పుష్పా ర్చనంతరం శ్రీ కాత్యాయని దేవి వ్రతాలు, కుంకుమ పూజలు ఆలయ పురోహి తుడు మదన్‌శర్మ అంగరంగ వైభవంగా జరిపించారు. ఉత్సవ మూర్తులతో భక్తులు ఆలయం చుట్టు ప్రదక్షణలు చేసి ఆలయంలో ఏర్పాటు చేయగా సామూహిక వ్రతాలు, కుంకుమ పూజ, తదితర కార్యక్రమాలను భక్తులచే జరిపించారు. అనంతరం శ్రీఐశ్వర్యలక్ష్మి గోశాల తరుపున గాజుల పూజ నిర్వహించి మహిళలకు పసుపు కొమ్ము, గాజులను ప్రసాదంగా అందజేశారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న చెరుకు రైతు నాయకులు

మెట్‌పల్లి రూరల్, జనవరి, 30: ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభ కోసం సిఫార్సుల కమిటీని వేసిన సీఎం రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుల చిత్ర పటాలకు చెరుకు ఉత్పత్తిదారుల సంఘం వారి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. మంగళవారం మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో సీఎం, మంత్రి, ఎమ్మెల్సీల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలోని అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్న ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకోవడానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రతిపాదనలు తీసుకొచ్చి కమిటీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తూ వారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలుపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, గురిజెల రాజారెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ గొల్లపల్లి రామాగౌడ్, సామ గంగారెడ్డి, నవనంది లింబారెడ్డి, చిట్యాల నవీన్, ఉత్కం వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

శ్మశాన వాటిక కమాన్ కూల్చివేయడం సరికాదు

హిందువుల మనోభావాలు దెబ్బతీశారని బీజేపీ శ్రేణుల ఆగ్రహం



మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బోడ్ల రమేష్

మెట్‌పల్లి, జనవరి, 30 : పట్టణంలో రోడ్డు విస్తరణ పేరుతో శ్మశాన వాటిక కమాన్ కూల్చి వేయడం సరికాదని బీజేపీ పట్టణాధ్యక్షుడు బోడ్ల రమేష్ అధికారుల తీరును విమర్శించారు. శ్మశాన వాటిక కమాన్ కూల్చి వేసి హిందువుల మనో భావాలను దెబ్బతీశారని ఆయన ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న భవనాలను కూల్చకుండా అర్ధరాత్రి శ్మశాన వాటికి కమాన్ ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. అర్ధరాత్రిలో కమాన్ కూల్చివేయడంలో గల మతలబు ఏంటని హిందువులకు సమాధానం చెప్పాలని మున్సిపల్ కమిషనర్ డిమాండ్ చేశారు. అధికారులు వర్గ విభేదాలు సృష్టించకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనికెల నవీన్, నాయకులు, కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణపై అవగాహన



రాయికల్ బస్తీ దవాఖానాలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు

రాయికల్, జనవరి 30: రాయికల్ పట్టణంలోని బస్తీ దవాఖానాతో పాటు మండలంలోని రామాజీపేట, వీరాపూర్, మైతాపూర్ గ్రామాల్లో మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించారు. కుటుంబంలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి వాటిని తాకినప్పుడు లేదా వాటిపై నొప్పి కలిగించినా తెలియక పోయినా వైద్యులను సంప్రదించాలని అన్నారు. అలాగే మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టు వ్యాధి నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ మ్యాకల అనురాధ, నర్సింగ్ ఆఫీసర్ వసంత, అంగన్‌వాడీలు వనిత, రజిత, లావణ్య, ఏఎన్ఎం హేమలత, ఆశా కార్యకర్తలు తులసి, మమత, శంకరమ్మ, గంగ, వసంత, విజయ, జమున పాల్గొన్నారు.

ధర్మపురి: గాంధీ వర్ధంతి సందర్భంగా మండలంలోని దొనూర్ గ్రామంలో ఎంఎల్‌హెచ్‌డబ్ల్యు ప్రవళిక ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై మంగళవారం అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధి నిర్మూలన కోసం చేపట్టాల్సి చర్యలు గురించి ఆమె వివరించారు. అనంతరం గ్రామస్థులతో ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండపెల్లి సువర్ణ-ప్రకాష్‌రావు, ఉపసర్పంచ్ జంగిలి మధుకర్, కార్యదర్శి ముత్యం, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

మల్యాల: మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న కుష్టు నివారణ దినోత్సవంను మల్యాల పీహెచ్‌సీలో నిర్వహించారు. వైద్యురాలు మౌనిఖ మాట్లాడుతూ స్పర్శ లేకపోవడం, ఎరుపు, రాగి రంగు మచ్చలు శరీరంపై ఏర్పడితే తొలి దశలోనే వైద్య సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి చికిత్స పొందాలని సూచించారు. నేటి నుంచి వచ్చే నెల 13 వరకు ప్రతి గ్రామంలో కుష్టు నివారణ దినోత్సవాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు కుష్టు వ్యాధి-నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవోలు హరియానాయక్, దేవ్‌సింగ్, ఎంపీహెచ్‌వో రమేష్, సూపర్ వైజర్ సునంద, సీహెచ్‌వో మంజుల, వేణు వైద్య సిబ్బంది పాల్గొన్నారు